ప్రజాశక్తి

Vol. 2, no. 38

(Feb. 10, 1947)

బెజవాడ, 1947

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 38

(Feb. 10, 1947)

Bejavāḍa, 1947

Record no. 683

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 2] బెజవాడ 10—2—47 సోమవారం [సంచిక 38

కమ్యూనిస్టు ఖైదీల నిరశనవ్రతం

రంగూన్, ఫిబ్రవరి 8

బర్మా ప్రభుత్వ నిర్బంధ విధానానికి గురియై జైళ్ళలో వున్న 'ఎర్రజెండా' కమ్యూనిస్టులు 150 మంది పదిహేను రోజులనుండి నిరశనవ్రతం చేస్తున్నారు. వారిస్థితి చాలా ప్రమాదకరమైన దశలో వుందని నిర్బంధ వ్యతిరేక సమితి కన్వీనరు థాకిన్ క్యాసీన్ ప్రకటిస్తున్నారు.

ప్రభుత్వానికి పోలీసు నిర్బంధ చర్యంపై వెంటనే విచారణ జరిగించి, ఉపవాసవ్రతంలో వున్నవారి ఇబ్బందులను తీర్చాలని సమితి తెలియజేసింది.

వైద్యవిద్యార్థుల సమ్మె

మద్రాసు, ఫిబ్రవరి 8

మద్రాసులోని స్కూల్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ విద్యార్థులు 384 మంది జనవరి 16న ప్రారంభించిన సమ్మెను ఇంకా సాగిస్తూనే వున్నారు.

ప్రభుత్వం, న్యాయమైన కోరికలను అంగీకరించడానికి అనవసరంగా కాలయాపన చేసి సమ్మె దీర్ఘకాలం జరిగేటట్లు చేస్తుంది.

ఆర్డినెన్సుతో ప్రజల అసంతృప్తి చల్లారదు

పౌరహక్కులను నిర్మూలించరాదు మదరాసు అసెంబ్లీ చర్చ

మదరాసు, ఫిబ్రవరి 8

మద్రాసు ఆర్డినెన్సును వెంటనే ఉపసంహరించుకోవాలని, అరెస్టయిన వారినందరిని విడుదల చేయాలని కామ్రేడ్ వెంకటేశ్వర్లు ప్రవేశపెట్టిన తీర్మానంపై చర్చ ఈరోజు కూడ కొనసాగింది.

నిన్నటిచర్చ

వరదేశ మొదలియారు తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ దేశంలో బయలుదేరిన తిండి గుడ్డ కరువును, విపరీతమైన ధరలను కమ్యూనిస్టులు ఉపయోగించుకొన్నారన్నాడు మంత్రివర్గాన్ని విమర్శించకండని కాంగ్రెస్‌వాదులను ప్రార్థించినాడు. వ్యక్తి స్వతంత్రంపోతున్నదంటే, ఈ ఆర్డినెన్సు మూలకంగా కార్మికులను కమ్యూనిస్టులనుండి రక్షించడానికే ప్రయత్నించామని ఒక విచిత్రమైన వాదం చేశాడు.

దేశంలోని కరువుమూలకంగా ఏర్పడిన అసంతృప్తిని మరింత రెచ్చగొడుతున్నారని యస్. యమ్. ఆర్. సుబ్రహ్మణ్యం ఆరోపించాడు. దౌర్జన్య కార్యాలకు కమ్యూనిస్టులు పూనుకుంటున్నారన్నాడు. తర్వాత ముస్లిములకు అన్యాయం జరగరాదంటూ ఉపన్యసించాడు.

గోవిందమీనన్ ఇలా అన్నారు: "ఆర్డినెన్సు చేయబోతున్నామని బయటికిచెప్పిఉంటే కమ్యూనిస్టులు మాయమైపోయి రహస్యంగా పనిచేసిఉందురు. కమ్యూనిస్టుపార్టీ చక్కని నిర్మాణం, సమర్థత, దేశవ్యాపిత సంస్థాపటిమగలది. వారు ఆందోళన క్రమబద్ధంగా నడుపుతారు. తమపార్టీ బలంచేకూర్చే ఏ పద్ధతినైనా అవలంబిస్తారు." అన్నాడు. "భూస్వామి విధానానికి కమ్యూనిస్టులు వ్యతిరేకమైతే కాంగ్రెస్‌వాదులుకూడ వ్యతిరేకమే" నన్నారు, కాని కమ్యూనిస్టులు దౌర్జన్యానికి దిగుతున్నారంటూ ఆరోపించి ఆర్డినెన్సు అవసరమన్నారు.

పౌరహక్కులకిది భంగకరం

బేగం అమీరుద్దీన్ ఇలా అన్నది:

"ఈ ఆర్డినెన్సు పౌరహక్కులపీకనులిమివేస్తున్నది. మానవుల సామాన్యప్రాథమిక హక్కులపై ఇది దాడిచేస్తున్నది. ఇది ఏమాత్రం సమర్థనీయంకాదు. కమ్యూనిస్టుల మీద అభిమానంతో కాదుగాని, ప్రజల అమూల్యహక్కులకు ప్రమాదం ఏర్పడింది గనక దీనిని నేను ఖండిస్తున్నాను.'

"ఆర్డినెన్సును సమర్థిస్తూ ప్రధానిచేసిన ఉపన్యాసం ఏమాత్రం అంగీకార యోగ్యంగా లేదు. ఎప్పుడో జరిగిన సంఘటనలగూర్చి ఆయన వివరించాడు. ఇంతటి తీవ్రశాసనం చేయబూనుకున్నప్పుడు శాసనసభ అభిప్రాయాన్ని ఆయన తెలుసుకోవలసింది. కమ్యూనిస్టులు రహస్యంగా పని చేస్తారనడం సరికాదు, ఈరోజుల్లో ఏసంస్థకూ రహస్యంగా పనిచేయడం సాధ్యంకాదు.

"కేవలం తమ పార్టీ సభ్యులను క్రమశిక్షణ పేర వ్యతిరేకించకుండా చేయడానికే ఇలా ఆర్డినెన్సును ప్రకటించారు. ఈ ఆర్డినెన్సును అమలుజరిపింతర్వాత, రాష్ట్రాన్ని ఉన్నత ప్రజాతంత్ర ఆదర్శాలతో పరిపాలిస్తున్నామని చెప్పడంలో అర్థంలేదు."

వి. బి. మునుస్వామిపిళ్ళెగారు మాట్లాడుతూ భూస్వాములకు కౌలుదార్లకు మధ్య సద్భావం పోయిందని విచారపడ్డారు. కాని అందుకు కమ్యూనిస్టులు కాక భూస్వాముల దౌర్జన్యాలే కారణమన్న సంగతిని ఆయన గమనించలేదు. ఆయన ఆర్డినెన్సుకు స్వాగతమిచ్చారు.

ఇతర పార్టీలను అణచడానికే ఆర్డినెన్సు

హమీద్‌ఖాన్‌గారిలా అన్నారు:

"ఈ ఆర్డినెన్సు శాంతిరక్షణకంటె తమకు వ్యతిరేకమైన రాజకీయ పార్టీలను అణచడానికి ఉద్దేశింపబడింది. కమ్యూనిస్టులకు పలుకుబడి హెచ్చిందంటే అదెందుకో ప్రభుత్వం ఆత్మపరీక్ష చేసుకోవాలి. ఆర్డినెన్సులతో కమ్యూనిస్టులను అణచడానికి ప్రయత్నించక ప్రజలకున్న బాధలను తొలగించేందుకు తమ శక్తిని వినియోగించాలి.

"ఒక వారంలో శాసనసభ సమావేశమవుతుండగా ఇలాంటి ఆర్డినెన్సు చేయడంవల్ల, ప్రభుత్వం నిరంకుశ నియంతృత్వపద్ధతిని అవలంబిస్తున్నట్లు కనిపిస్తుంది. దృఢతరమైన ప్రభుత్వం అవసరంకాని, ఆప్రభుత్వం న్యాయవంతమైనదిగాకూడ ఉండాలి. ఇలాంటి "చట్టవిరుద్ధమైన చట్టాలను" చేసేదిగా ఉండరాదు, న్యాయదృష్టితో ఉన్న శాసనాలను ఉపయోగించాలి.

"దేశంలో అశాంతి ఎందుకుందో ఆలోచించాలి. ప్రభుత్వం ఒక్కొక్క వర్గాన్నే గోల్పెతూ ప్రజల్లో అసంతృప్తిని రేపింది. అందుతో అశాంతి రేకెత్తింది. ప్రభుత్వం మైనారిటీల అవసరాలను అలక్ష్యంగా చూస్తున్నది."

చర్చలో వాగ్వాదం

అధ్యక్షుడు: "ఈ ఆర్డినెన్సు ముస్లిములకు వ్యతిరేకం కాదుగదా?

హమీద్‌ఖాన్: "ఇది రెండువిధాలా ఉపయోగించవచ్చు. దీనికి చాల అంచులున్నవి

వైద్యనాథయ్యర్: "ఎవరి కిన్వయించుకుంటే వారికే సరిపోతుంది.

హమీద్‌ఖాన్: "మీరప్పటికే ఇరుమతాల సద్భావం చెడగొట్టేంత మాట్లాడారు. ఈ ఆర్డినెన్సును కమ్యూనిస్టులపైనేగాక అమాయకులమీదకూడ ఉపయోగించవీలుంది.

కల్లూరి సుబ్బారావు: "దుర్మార్గం చేస్తే ముస్లింలీగుమీదకూడా."

హమీద్‌ఖాన్: "కాని ఇప్పటికీ దుర్మార్గం చేస్తున్న కాంగ్రెసువాదులమీదమాత్రం ఇది ఉపయోగించబడదు."

ప్రధాని ఇంతలో జోక్యం కల్పించుకొని వాగ్వాదం చేయకండని విజ్ఞప్తి చేశారు. వైద్యనాథయ్యర్ తాను హిందూ-ముస్లిం విద్వేషాలను రేపలేదని ప్రకటించాడు. ఇస్మాయిల్ సాహెబు వైద్యనాథయ్యర్ ప్రకటన గూర్చి ఒక వివరణ ప్రకటించారు.

అశాంతికి కారణాలు చూడాలి

మహబూబ్ అలీబేగ్ ఇలా అన్నారు:

"ప్రభుత్వం రాష్ట్రంలో[illegible] అశాంతికి మూలకారణాలేవో చూడ[illegible], వానిని తొలగించేందుకు తీవ్ర ప్రయత్నమేమీ చేయలేదు. ఇప్పుడున్నచట్టాలుచాలు. ఈ ఆర్డినెన్సు అనవసరం. ప్రచారంచేసి ప్రజల్లో, ప్రభుత్వ కార్యకలాపాలపై విశ్వాసం కల్పించాలిగాని ఆర్డినెన్సులు పెట్టరాదు." శాంతిరక్షణకై న్యాయంగా జరిపే ఏకార్యంలోనైనా తాము ప్రభుత్వంతో సహకారం చేస్తామన్నాడు.

ఈరోజు చర్చ

మజీద్ ఆర్డినెన్సును వ్యతిరేకిస్తూ ఇలా అన్నాడు: "ఈ ఆర్డినెన్సు ఏమాత్రం సమర్థనీయంకాదు. దేశంలో పరిస్థితి విషమించిందంటే, ప్రభుత్వం శాసనసభ అభిప్రాయం తీసికోవలసింది. ఇలా నిరంకుశంగా ఆర్డినెన్సు చేయడం శాసనసభప్రతిష్ఠకు భంగకరం, కేవలం ఈ ఆర్డినెన్సులోని సూత్రాలనుచూస్తే ఇదిఏమాత్రం న్యాయమయినది కాదు, క్రమశిక్షణపేరనే కాంగ్రెస్ సభ్యులు దీనిని బలపరుస్తున్నారు."

పోలీసుల రిపోర్టులపై ఆధారపడడం న్యాయంకాదు

"ప్రధాని ప్రకటన కేవలం పోలీసుల రిపోర్టులమీదనే ఆధారపడింది. వానిమీద ఆధారపడి ఆర్డినెన్సును అమలుపరచవచ్చునా? ఆర్డినెన్సు పెట్టి దానికి ముందు నిష్పాక్షికమైన విచారణ జరపవలసింది. ఇంత తొందరపడి ఆర్డినెన్సు చేశారంటే, ప్రజా ప్రతినిధులైన సభ్యులపై ప్రభుత్వానికి విశ్వాసం పోయినట్లు కనిపిస్తుంది. కమ్యూనిస్టులు బలపడుతున్నట్లుతెలుస్తుంది. ఇలాంటి ఆర్డినెన్సులతో ప్రజల అసంతృప్తి చల్లారదు. ఈ పద్ధతులు పూర్వం విఫలమయ్యాయి."

తర్వాత సుబ్రహ్మణ్యం ఆర్డినెన్సును బలపరుస్తూ మాట్లాడుతూ, మాయవరం కాంగ్రెసువారి నారాయణస్వామిని ఈ ఆర్డినెన్సు క్రింద అరెస్టు చేశారని ఆయన్ను విడువమని చెప్పాడు. ఈ ఆర్డినెన్సు ఎలా ప్రజా సంస్థలపై పోలీసులు ఉపయోగిస్తున్నారో నారాయణస్వామి అరెస్టే తెలుపుతున్నదని మాత్రం ఆయన గ్రహించలేకపోయాడు. తర్వాత కె. వరదాచారి మొదలైనవారుమాట్లాడారు. ప్రధాని చర్చకు సోమవారం జవాబు చెబుతానన్నారు.

ఆర్డినెన్సు ప్రజారిష్టకరం

తెల్లిచేరి మునిసిపల్ కౌన్సిల్ నిర్ణయం

తెల్లిచేరి, ఫిబ్రవరి 1

నిన్న సాయంకాలం తెల్లిచేరి మునిసిపల్ కౌన్సిలు అత్యవసర సమావేశం జరిగింది. ఛైర్మన్ లూయీబే అధ్యక్షత వహించాడు. మద్రాసు ప్రజారక్షణ ఆర్డినెన్సు ప్రజల పౌరసత్వ సాక్కులను అణచివేస్తూ, పోలీసులకు విశేషాధికారాలిస్తూందని ఖండించి దానిని వెంటనే ఉపసంహరించాలనికోరుతూ తీర్మానించారు.

వలయూర్ రాజకీయ మహాసభ తీర్మానం

తిరుచునాపల్లి, ఫిబ్రవరి 3

నిన్నను తిరుచునాపల్లిలో వలయూర్ రాజకీయమహాసభ జరిగింది. అధ్యక్షులయిన కోడుమూడి రాజగోపాలన్‌గారు ఆర్డినెన్సు ప్రకటన ప్రజాతంత్ర విరుద్ధం అని చెప్పారు. దానిని వెంటనే రద్దుచేయాలనికోరుతూ తీర్మానించారు.

ప్రజాపీడకులకు ఆర్డినెన్సు వరప్రసాదం

మన్నార్గుడి, ఫిబ్రవరి 2

మన్నార్గుడి రివెన్యూడివిజన్ మిరాశీదార్ల అసోసియేషను కమలాపురం మిరాశీదారు రావుబహదూర్ ఆర్. రామస్వామి అయ్యంగారి అధ్యక్షతన సమావేశమై మద్రాసు ప్రజారక్షణ ఆర్డినెన్సును అభినందిస్తూ తీర్మానించారు.

ప్రజలబాధలుతీర్చడంలేదు

కాంగ్రెస్ ప్రభుత్వాలపై కాంగ్రెసు అధ్యక్షునికి ఫిర్యాదులు

లోహర్‌డాంగా (రాంచీ) ఫిబ్రవరి 7

ఇక్కడ జరిగిన బహిరంగసభలో ఉపన్యసిస్తూ, కాంగ్రెసు అధ్యక్షుడు ఆచార్య కృపలానీ ఇలా అన్నారు:

"కాంగ్రెస్ ప్రభుత్వాలు ఆహారం, గుడ్డ కరువులను నిర్మూలించేందుకు, దొంగ వర్తకాన్ని-లంచగొండితనాన్ని రూపుమాపేందుకు ప్రజలనుకున్నంతగా ఏమీ చేయడంలేదని ఎందరో నాకు ఫిర్యాదులు పంపుతున్నారు. లంచగొండితనాన్ని రూపుమాపేందుకు సంఘ బహిష్కారం బాగా పనికివస్తుంది. దొంగ వర్తకులు ప్రజలలోనివారే. వారే ప్రభుత్వోద్యోగులకు లంచాలిస్తుంటారు. వారిని సాంఘికంగా బహిష్కరించడం సులభం."

మంత్రులు మతకలహాల విషయం చూచుకుంటూ ఈ ఆహార వస్త్రాదుల విషయమై చూచుకోలేక పోయారన్నాడు, మత సామరస్యంతో ప్రజలు మెలగాలని కృపలానీగారు విజ్ఞప్తి చేశారు.

తిండికి బియ్యం వంటకు కట్టెలు

కావాలని కర్నూలు ప్రజల ఆందోళన

కర్నూలు, ఫిబ్రవరి 6

నిన్నను అన్నికులాలకు, మతాలకు చెందిన స్త్రీ పురుషులు వేయిమందికిపైగా కలక్టరు బంగాళావద్దకు పెద్దవూరేగింపుగా వెళ్ళి తిండిరేషన్ హెచ్చాలని డిమాండు చేశారు.

కలక్టరుకు అనారోగ్యంగా వున్నదనిచెప్పి డిప్యూటీ తహసీల్దారు, ఇతర ఆఫీసర్లువచ్చి ప్రజలను వెళ్ళిపొమ్మన్నారు. ప్రజల తరపున వారికోరికలను తెలుపుతూ మహజరు ఇవ్వబడింది. రేషనులో ఇచ్చే ముక్కజొన్న నిలిపివేసి, ఆభాగం చోళ్ళు ఇప్పించాలనికోరారు. వంటచెరకు దొంగమార్కెటు ధరకు తప్ప దొరకడంలేదు. కనక దానిని కంట్రోలురేట్లకు సప్లయి చేయాలన్నారు.

అధికారులు వారికోరికలను గురించి శ్రద్ధ తీసుకొంటామని హామీయిచ్చినారనే వారు కదిలారు.

మదరాసు ప్రభుత్వ వస్త్రవిధానం సరికాదు

కేంద్ర ప్రభుత్వ సమాధానం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7

కేంద్రశాసనసభలో ఈ క్రింది ప్రశ్నోత్తరాలు జరిగాయి.

ప్రశ్న: "మదరాసు రాష్ట్రంలోని మిల్లులకు తీసిపెట్టిన మరకదుళ్ళ లైసెన్సులు రద్దు చేయడంలేదని భారత ప్రభుత్వం చెప్పిందా?

రాజాజీ: అవును.

ప్రశ్న: అంటే పూర్వనిర్ణయం ప్రకారం అమరకదుళ్ళు మదరాసు రాష్ట్రమే వినియోగించుకుంటుందా?

రాజాజీ: అలాగే జరుగుతుందని నా విశ్వాసం.

రంగా: భారత ప్రభుత్వ నిర్ణయం చట్టవిరుద్ధమని, మదరాసు ప్రధానిచేసిన ప్రకటన మీకు తెలుసా?

రాజాజీ: అధికారయుతంగా ఏ ప్రకటనా రాలేదు. పత్రికల్లో అది ఉండొచ్చు. కాని ఆ అభిప్రాయాన్ని భారత ప్రభుత్వం అ[illegible]దించదు.

రంగా: అంటే మదరాసు, భారత ప్రభుత్వాలు ఫెడరల్ కోర్టుకు వెడతాయ[illegible] అర్థం?

రాజాజీ: అంటే ఈ విషయంలో మదరాసు ప్రభుత్వ దృక్పథం పూర్తిగా తప్పు అని అర్థం?

మదరాసు ప్రధాని ప్రకటన

మదరాసు, ఫిబ్రవరి [illegible]

ఈ విషయంలో మదరాసు ప్రధాని[illegible] చూడగా ఇలా అన్నాడు.

"మా వస్త్రవిధానాన్ని మహాత్మాగాంధీ బలపరచాడు, కాంగ్రెస్ అధ్యక్షుడు మాత ఏకీభవించాడు. ఈ విషయం భారత ప్రభుత్వము మాకిచ్చే సమాధానం తర్వాత వ[illegible]ష్కారం అవుతుంది."

అడ్వొకేటు జనరల్‌తో ఆలోచించి మదరాసు ప్రభుత్వం భారతప్రభుత్వానికి వ్రాయాలని కాంగ్రెస్ అసెంబ్లీపార్టీ నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

చేనేత కాంగ్రెసు నాయకుల ఉపవాస[illegible]

అధికారులహామీపై విరమించా[illegible]

మద్రాసు, ఫిబ్రవరి [illegible]

ఉత్తర మద్రాసు చేనేత కాంగ్రెసు నాయకులు ఇద్దరు మద్రాసు సెక్రటేరియట్ ముందు నిన్నను ఉపవాసవ్రతం ప్రారంభించారు. నేతగాండ్రకు పంచిపెట్టేబదులు మార్వాడీవర్తకిస్తున్న నూలును వారు దొంగమార్కెట్‌లో అమ్ముకుంటున్నారు గనక ఇకముందు నూలును సరాసరి నేతగాండ్రకు పంచాలనేది వారి కోరిక. ఇదివర[illegible] ఈ విషయం అధికారులకు చెప్పుకొన్నా ఫలితం లేకపోవడంచేత వారు నిరశనవ్రతం ప్రారంభించారు. మద్రాసు కలక్టరు వారి కోరికలను గురించి ఆలోచిస్తామని హామీయిచ్చినమీదట, నేడు వారు ఉపవాసవ్రత[illegible] చేసారు.

మోటారు పనివా[illegible] రాష్ట్రవ్యాప్త సమ్మె

ఫిబ్రవరి 25న ప్రారంభంకావచ్చు

మద్రాసు, ఫిబ్రవరి [illegible]

అధికమైన జీతాలు, భత్యాలు, పనివారాలు కోరుతూ రాష్ట్రంలోని మోటారు పనివారంతా ఫిబ్రవరి 25వ తేదీలోపున తమ కోరికలను యజమానులు అంగీకరించకపోతే సర్వవ్యాప్త సమ్మెచేస్తామని ప్రకటించారు.

దానిమీద ఇంతవరకుఎన్నిమార్లుకోరినా కదలని ప్రభుత్వం కార్మికుల పరిస్థితుల విచారించేటందుకు ఒక ఉపసంఘాన్ని వేస్తామనీ, ఆరిపోర్టు వచ్చేవరకూ సమ్మె చేయవద్దనీ మోటారు కార్మికులను కోరుతూ ప్రకటన చేసింది.

కమ్యూనిస్టునాయకుని అరెస్టు

కాలికట్, ఫిబ్రవరి [illegible]

ఉత్తర మలబారు కమ్యూనిస్టు నాయకుడు కామ్రేడ్ మొయారత్ శంకరన్ తిరూర్ అరెస్టుచేయబడి వెల్లూరు తీసుకుపోబడినా[illegible]

స్వాతంత్ర్యాన్ని సాధించేది నిరంకుశచట్టాలు కాదు

నెల్లూరు, ఫిబ్రవరి 6

నెల్లూరుజిల్లా కాంగ్రెసు కమిటీ సభ్యులు తుర్లపాటి గోపాలరావుగారు ఇలా వ్రాయుచున్నారు:

ప్రజాస్వామిక హక్కులను భంగపరచుట సక్రమమైనది కాదని, కాంగ్రెసు గత ... సంవత్సరములుగా ప్రబోధించియుండి ... అధికారము స్వీకరించిన పిమ్మట, ... రాజకీయ పార్టీలను యిట్టి చట్టముంచే ... కట్టు చేయుటను స్వతంత్రముకోరే ప్రతి భారతీయుడు ఖండించక తప్పదు. ఎంత ... మందో అల్లరులు జరుపుచుండిన ... కమ్యూనిస్టు పార్టీవారిని విచారణ చేయుటకు ... లేవా? కోర్టులు లేవా? అట్టితరి ... చట్టమును మన ప్రజా మంత్రివర్గం ... యోగించుట ధర్మంకాదు. ఈ బిల్లువలన కాంగ్రెసు సంస్థకు తీరని కళంకం ఇప్పటికే ... నేటికైనా మన శాసన సభ్యులు ... లోచించి, వ్యక్తిస్వాతంత్ర్యమును ... ర్తిగా నాశనమొనర్చే ఈ బిల్లును త్రోసి ... యుటం మంచిది. యీ బిల్లుక్రింద అరెస్టైన సోదరు లందరినీ యేమాత్రం ఆలస్యం చేయక విడుదల చేయుట తక్షణ కర్తవ్యం.

ఐక్య ప్రజాపోరాటమొక్కటే మార్గం

కాంగ్రెసువారందరూ ఎలుగెత్తి చాటుతున్నది యిదే

నెల్లూరు పట్టణ కాంగ్రెసు కార్యదర్శి

నెల్లూరు, ఫిబ్రవరి 6

నెల్లూరు పట్టణ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ యింబె కృష్ణారావుగారు ఆర్డినెన్సును ఖండించుతూ యిలా ప్రకటిస్తున్నారు:

ప్రజల స్వేచ్ఛను 'అరికట్టేది' పర ప్రభుత్వపు సెక్షనుల నెన్నిటినో వుల్లంఘించి - జెయిళ్ళలో మురిగి చచ్చుచున్న 28 యేండ్ల తరువాత ప్రజా ప్రభుత్వము - నేటి కాంగ్రెస్ ప్రభుత్వం అట్టి - సెక్షనులను మార్చి ప్రజల స్వేచ్ఛను కాపాడవలసిన దానికి మారుగా ప్రజలు కిక్కురుమనుటకు కూడ వీలుగానటువంటివీ, పర ప్రభుత్వపు నిరంకుశ శాసనములన్నిటికంటె మించినటువంటి దేశానర్థక ఆర్డినెన్సును, యీ ప్రభుత్వం అమలుజరుపుట నాజీ జాతికంటె మించినటువంటిదైయున్నది. దీనిని వెంటనే తొలగించి ఆర్డినెన్సుక్రింద అరెస్టుచేసినవారిని వెంటనే విడిపించవలెను. ఈ ఆర్డినెన్సుకు వ్యతిరేకించే యెవరినైనా అరెస్టు చేయవచ్చు. నేను యీ ఆర్డినెన్సును పూర్తిగా వ్యతిరేకించుచున్నాను. నన్నుకూడ అరస్టుచేస్తుందా?

నాయకులపైకి వుసిగొల్పుటచాలాఅన్యాయం. ఈ ఆర్డినెన్సు ప్రకారమే తమిళ కాంగ్రెసు ప్రముఖులు టి. నారాయణస్వామినాయుడు గార్ని అరెస్టుచేయుట చాలా శోచనీయం. కాంగ్రెసు మరో పోరాటానికి సిద్ధపడు ఈ సమయంలో ఇట్టిప్రజావ్యతిరేక ఆర్డినెన్సును అమలుజరుపుటవల్ల ప్రజామంత్రులు ప్యాసు చేసిన యీ ఆర్డినెన్సునేఆయుధంగా తీసికొని ప్రజానాయకులను అరెస్టు చేయుటానికీన్నీ, వీలైనవిధంగా నిర్బంధించి వుంచటానికీన్నీ ఇంగ్లీష్‌సామ్రాజ్యవాదులుచూస్తారు. కాంగ్రెసు యిదివరకు ఏ హక్కుంకొరకై తే పోరాడిందో యీ ఆర్డినెన్సువలన అట్టి సామాన్యపౌర హక్కులకు భంగంకలుగుతుంది. వారంటు లేకుండా అరెస్టుచేయుట, విచారణలేకుండా డిటైయిన్ చేయుట చూడగా ఎదుటివారి వాదననుగానీ, సమాధానమునుగానీ చెప్పుకొనుటకు హక్కులేకుండా చేయుచున్నది. ఇదిచాలాఅన్యాయం. కానమద్రాసుప్రజామంత్రులు ప్రజాభిప్రాయం ప్రకారం ఆర్డినెన్సు గూర్చి తిరిగి ఆలోచిస్తారని నాయభిప్రాయం.

ముస్లింలీగు శాసనసభ్యుని ఖండన

నెల్లూరు, ఫిబ్రవరి 5

నెల్లూరుజిల్లా ముస్లింలీగు అధ్యక్షులు జనాబ్ మహమద్ రఫీ వుద్దీన్ అన్సారి ...

చిత్తూరుజిల్లా కాంగ్రెస్ సభ్యుడు

సాహిత్యసభ కూడా జరగకూడదట!

పోలీసు నిషేధానికి కలెక్టరు సమర్థన

144 సెక్షన్‌తో బెజవాడ పోలీసుల ఇష్టారాజ్యం

పోలీస్ కానిస్టేబుల్‌పై ఇన్స్పెక్టర్ దౌర్జన్యం

గుంటూరు జిల్లా కాంగ్రెసు సభ్యుడు

అనంతపురంజిల్లా కాంగ్రెస్ సభ్యుడు

నెల్లూరు జిల్లా సోషలిస్టు నాయకుడు

చిత్తూరుజిల్లా కాంగ్రెసు సభ్యుడు

తాడిపత్రి తా॥ కాంగ్రెసు సభ్యుల తీర్మానం

బెజవాడ తాలూకా కాంగ్రెసు సభ్యుడు

అనంతపురంతాలూకా కాంగ్రెసు సభ్యుడు

తూర్పుగోదావరిజిల్లా కాంగ్రెస్ సభ్యుడు

పార్టీవిధికి ఉంగరం విరాళం

నెల్లూరు

పులివెందల తాలూకా

చల్లపల్లి జమీందారీలో కల్లోలాలకు కారకులెవరు?

నిరాధారమైన ప్రధాని ఆరోపణలకు సమాధానం

అసెంబ్లీలో ఆర్డినెన్సును సమర్థిస్తూ ప్రధాని చల్లపల్లి లంక రైతులను కమ్యూనిస్టులు రెచ్చగొట్టి భూములు ఆక్రమించుకొనేలా చేశారని, లంక భూముల అమ్మకానికి అడ్డుతగిలి అశాంతికి కారకులయ్యారని ఆరోపించారు.

(1) చల్లపల్లి లంకపోరాటాలకు కారకులెవరో తెలియజేస్తూ దివితాలూకా రైతుసంఘ అధ్యక్షులు శ్రీ చంద్ర రామలింగయ్య బి. ఎ. యల్. యల్. బి కార్యదర్శి కె. కుటుంబరావుగార్ల పూర్తి వివరాలతో ఇచ్చినప్రకటనలు.

(2) ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు కేంద్ర యం. యల్. ఎ, ఆచార్యరంగా దివితాలూకా కాంగ్రెసువాదులగు వాదవల్లి మురహరిరావుగార్కి చల్లపల్లి రైతుపోరాటాల సందర్భంలో వ్రాసిన జాబు,

(3) ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గం యీనెల 3 వ తేదీ నౌవడాలో సమావేశమై చల్లపల్లి యెస్టేటు రైతుల కష్టాలను గురించి చేసిన తీర్మాన సారాంశాన్ని ఈ దిగువ ప్రచురిస్తున్నాం.

ఇవి సమగ్రంగా చదివి కమ్యూనిస్టులపై ప్రధాని వేసిన ఆరోపణలలోని సత్యాసత్యాలను గ్రహించాలని పాఠకులకు మనవిచేస్తున్నాం. [సం]

చల్లపల్లి, ఫిబ్రవరి 7

దివితాలూకా రైతుసంఘ అధ్యక్షులు సి. రామలింగయ్య బి. యే. యల్. యల్. బి. కార్యదర్శి కె. కుటుంబరావు గార్ల ప్రకటన.

తరువాత జరిగిన ఆందోళన ఫలితంగా పార్లమెంటరీ కార్యదర్శి క్రొవ్విడి లింగరాజు గారువచ్చి రైతులను సమావేశపరచి మాట్లాడిరాజీచేస్తామన్నారు. కాని బెజవాడలో ...

అంతయు జమీందారువా?

రంగాగారి లేఖ

రైతులపై జమీందార్ల దురంతాలు

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు తీర్మానం

ప్రజాసేవకులపై ఆర్డినెన్సు ప్రజాపీడకులకు స్వేచ్ఛ!

నానాటికీ జీవితం దుర్భరమౌతోంది

రేషన్ డిపోలో బియ్యం లేవు

260 బస్తాల బియ్యం పట్టుబడ్డాయి

కూనపరెడ్డి అచ్చయ్యనాయుడు మిల్లులో

తిండిలేక ఇద్దరు స్త్రీలు ఆత్మహత్య

95 బస్తాల ధాన్యం దొరికింది

నేరం మాపుచెయ్యడానికి ప్రయత్నం

5 నెలలు దాటి బోనసు చేతపడలేదు

తెల్లకాగితాల దొంగవ్యాపారం

దొంగ కిరసనాయిలు కూలీలకు సంపకం

బ్రిటిష్ లేబరుప్రభుత్వంపై పెట్టుబడిదారుల ఒత్తిడి

బొగ్గుకరువును అవకాశంగా తీసుకొంటున్నారు

లండన్, ఫిబ్రవరి 8

ఇంగ్లాండులో తీవ్రమైన బొగ్గుకరువు ఏర్పడింది. దేశంలోని ముఖ్యపరిశ్రమలను ప్రభుత్వపరం చేస్తున్న లేబరు ప్రభుత్వ కార్యక్రమాన్ని భగ్నం చేయడానికిసామ్రాజ్య వాద పెట్టుబడిదారులూ, కన్సర్వేటివ్‌పార్టీ వారూ ఈ కరువును అవకాశంగా తీసుకుంటున్నారు. ఈ విధంగా, విదేశాంగ విషయాల్లోనే కాకుండా, అంతరంగిక విషయాల్లో కూడా లేబరు ప్రభుత్వాన్ని తమ చెప్పు చేతల్లో ఉంచుకోవాలని వీరి పన్నాగం.

బొగ్గుపరిశ్రమను బ్రిటిష్ ప్రభుత్వం ఇటీవలనే ప్రభుత్వపరం చేసింది. ఇది తొందరగా జరగాలని అభివృద్ధికరపక్షాలు చేసిన ఆందోళనను లెక్కచేయక ఎంతో కాలయాపన చేసింది.

ఈ అలక్ష్యాన్ని అవకాశంగా తీసుకొని బొగ్గు పరిశ్రమల యజమానులు, బుద్ధిపూర్వకంగా ఉత్పత్తిని తగ్గించారు. ఆ విధంగా, పరిశ్రమను ప్రభుత్వపరం చేసే పరికే కృత్రిమ కొరతను తెచ్చిపెట్టారు.

బొగ్గు పరిశ్రమను ప్రభుత్వపరం చేసినప్పటినుండీ దేశంలోని మోటారు మొదలయిన ఇతర పెద్దపరిశ్రమల యజమానులు మాకు బొగ్గు చాలడంలేదంటే, మాకు చాలదంటూ తమ పరిశ్రమలను మూసివేయడం ప్రారంభించారు. ఆ విధంగా ప్రభుత్వంపైన ఒత్తిడి కలిగించారు.

ఇంతలో, తగినంత బొగ్గు ఉత్పత్తి కాకముందే, ఇంగ్లాండులో విపరీతంగామంచు కురవ నారంభించింది. 50 ఏళ్ళలో ఇంతగా మంచు ఎప్పుడూ కురవలేదు. రాకపోకలన్నీ బందయిపోయాయి. దానితో ఏగనుల్లో బొగ్గు ఆ గనుల్లోనే నిలిచిపోవలసి వచ్చింది. పరిశ్రమల్లోనూ ఇళ్ళల్లోనూ పూర్తిగా విద్యుచ్ఛక్తిమీదనే ఆధారపడవలసి వచ్చింది. ఇప్పుడున్న విద్యుచ్ఛక్తి పరిశ్రమ ఇంత ఒత్తిడిని తట్టుకోలేదనిచెప్పి, ప్రభుత్వంవిద్యుచ్ఛక్తికి రేషనింగు పెట్టింది. కొన్ని పరిశ్రమలకువిద్యుచ్ఛక్తిసప్లయిని పూర్తిగాఆపివేశారు. ఇళ్ళల్లో ఉదయం మూడు గంటలూ, మధ్యాహ్నం రెండుగంటలూ సప్లయిని ఆపివేస్తామని విద్యుచ్ఛక్తి, బొగ్గుశాఖ మంత్రిషిన్వెల్ ప్రకటించాడు.

ఇదంతా ప్రభుత్వపు అసమర్థతవల్లనే వచ్చిందంటూ కామన్సుసభలోవున్న ఈడెన్ మొదలైన కన్సర్వేటివ్‌పార్టీ నాయకులు చిందులు తొక్కారు. షిన్వెల్‌ను తొలగించేలాచేసి, ఆ స్థానంలో కన్సర్వేటివ్ మనిషిని పెట్టించడానికికూడా చూస్తున్నారు. పరిశ్రమలను ప్రభుత్వపరంచేసే అభివృద్ధికర కార్యక్రమాన్ని ఈ విధంగా పూర్తిగా భగ్నం చేయించాలని వీరిఉద్దేశం.

షిన్వెల్ ఈవేళ పత్రికా విలేఖరులసభలో మాట్లాడుతూ కన్సర్వేటివ్‌ల దురుద్దేశాన్ని బయటపెట్టాడు. తాను రాజీనామా ఇవ్వబోవడం లేదన్నాడు.

రాజ్యాంగసభ సంస్థానాల ప్రాతినిధ్యంపై సంప్రతింపులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8

రాజ్యాంగ నిర్మాణసభ నియమించిన రాయబారకమిటీ, నరేంద్రమండలి నియమించిన రాయబారకమిటీ రెండూ ఈ రోజు సంయుక్తంగా సమావేశమయ్యారు.

ఇరుపక్షలవారు తమ తమ దృక్పథాలను తెలిపారు. తాము స్వతంత్రానికి వ్యతిరేకులు కాదుగాని, తమకు అర్హమైన స్థానముండాలని సంస్థానాధిపతులు చెప్పారట. అసలే నరేంద్రమండలి వేసిన రాయబారకమిటీని సంస్థాన ప్రజలందరూ తమకు ప్రతినిధి కాదని ప్రకటించారు. ఇది కేవలం సంస్థానాధిపతుల కమిటీయే కాబట్టి దీని భావాలు ప్రజలకు సంబంధించినవి కావనేది స్పష్టమే.

అఖిలాంధ్ర సంస్థాన ప్రజామహాసభ నియమించిన ఉపసంఘం మొన్న ఒక ప్రకటన చేస్తూ సంస్థానాధిపతులకు రాజ్యాంగసభలో స్థానమే లేదనిచెప్పింది.

ఈ రాయబారాలలో కొన్ని సంస్థానాల ప్రతినిధులు లీగు లేనిది రాజ్యాంగసభ దేశ ప్రతినిధి ఎలా అవుతుందని కూడ ప్రశ్నిస్తున్నారట. ఎలాగో తమ నిరంకుశ పాలనను నిలుపుకోవాలని వీరు చూస్తున్నారు.

ఈరోజు చర్చలలో ఇంకా ఏమీ తేలలేదు. రేపుకూడ సమావేశం జరుగుతుంది.

నరేంద్రుల గొంతెమ్మ కోర్కెలు

సంస్థానాధిపతులు కొన్ని ప్రధానాంశాలంటూ జనవరి 29 న ప్రకటించారు. వానిని దాటి ఏ మాత్రం పోరన్నట్లు తెలుస్తున్నది. వీరి కోర్కెలివి: సార్వభౌమాధికారాలన్నీ-భారత ప్రభుత్వానికిగాక తమకే సంక్రమించాలి. సంస్థానాధిపతులు యూనియన్‌కు అప్పగించిన కొన్ని అధికారాలుతప్ప మిగతవన్నీ సంస్థానాధిపతులకే ఉండాలి.

బరోడా ప్రత్యేక సంభాషణలు

బరోడా సంస్థాన, నరేంద్రమండలి రాయబార కమిటీలో చేర నిరాకరించింది. బరోడా దివాను సర్ వి. ఎల్. మిత్ర ప్రత్యేకంగా రాజ్యాంగసభ నియమించిన రాయబారకమిటీతో సంప్రసంపులు జరుపుతున్నారు. ఈ చర్చలింకా ముగియలేదు. నరేంద్రమండలి కమిటీలో ఎందుకు చేరలేదనగా మిత్రగారిలా అన్నారు:

"నరేంద్రమండలి మమ్మల్నను ఆహ్వానించింది కాని బరోడారాజాగారందుకు ఒప్పుకోలేదు. నరేంద్రమండలి కమిటీ సంస్థానాలకు ఏకైక ప్రతినిధికాదు.

"బరోడా ప్రతినిధులను ఎలా నియమించాలి అనేది చరిస్తున్నాము."

ఉపాధ్యాయుల కోర్కెలు మార్చి 1 లోగా తీర్చాలి

లేకపోతే పోరాటం తప్పదు

కృష్ణాజిల్లా టీచర్స్ గిల్డ్ తీర్మానం

బెజవాడ, ఫిబ్రవరి 8

కృష్ణాజిల్లా టీచర్లగిల్డు నేడు బెజవాడలో సమావేశమైంది. గుడివాడ హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ బి. శేషాచార్యులుగారు అధ్యక్షత వహించారు. వివిధ పాఠశాలలనుండి దాదాపు నాల్గువందలమంది ఉపాధ్యాయులు హాజరయ్యారు.

అధ్యక్షులు ప్రారంభోపన్యాసంలో, ఈనాడు ఉపాధ్యాయుల వేతనాల స్కేళ్ళ విషయంలో చూపిన అనాదరణను అన్యాయాన్ని పేర్కొన్నారు. ఇంతకాలంనుండి ఉపాధ్యాయులు తమకష్టాలను నివారించుకోడానికి చేసినకృషిని,ఆందోళనను వివరించారు.ఉపాధ్యాయులుచేసే రాయబారపద్ధతులన్నీ విఫలమయ్యే పక్షంలో 'ప్రత్యక్షపోరాటానికి' (డైరక్టుయాక్షన్) సిద్ధంకావాలని హెచ్చరించారు. కైకలూరు ప్రధానోపాధ్యాయులు, పునాదిపాడు ప్రధానోపాధ్యాయులు, అధ్యక్షునితో ఏకీభవించుతూ. అన్ని ప్రయత్నాలు విఫలమయిన పక్షంలో పోరాటానికి సిద్ధపడాలని హెచ్చరించారు. శ్రీ మునిమాణిక్యం నరసింహారావు, శ్రీ కొడాలి దామోదరయ్య, శ్రీ కొడాలి సుబ్బారావుగారలు, అర్జునరావుగారు 'ప్రత్యక్ష పోరాటం'తప్ప మరోవిధానం కనబడటంలేదని చెప్పారు. ఒక్కొక స్కూలుకు ఒకప్రతినిధి చొప్పున 30 మంది ప్రతినిధులు మాట్లాడారు. ఇందులో వల్లూరు మాత్రమే ప్రత్యక్ష పోరాటాన్ని ఎదిరించుతూ ఉపన్యసించారు. తక్కినవారంతా దీక్షతోను, ఐక్యతతోను ఉపాధ్యాయుల కోర్కెల నెరవేర్చుకోడానికి ప్రత్యక్షపోరాటం సాగించాలని అన్నారు.

సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల తరపున శ్రీ గోపాలరావుగారు తమ సంసిద్ధత తెలియజేశారు. ఉపాధ్యాయ పండితులు, డ్రిల్లు డ్రాయింగు మాష్టర్లు తమ ఐక్యత చాటారు. కమిటీ స్కూళ్ళ ఉపాధ్యాయుల కోరికలుకూడ నెరవేరేవరకు పోరాటం సాగిస్తామని హామీ ఇయ్యబడింది.

ఎట్టి ప్రతికూలత లేకయే ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించబడింది. తీర్మాన సారాంశం యిది:

"ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన జీతాల స్కేళ్ళ రివిజనులో వున్న అవకతవక విధానాన్ని పూర్తిగా యీ సభవారు నిరసించుతున్నారు. ఒకే విద్యార్హతగలవారికి యే డిపార్టుమెంటులో నున్ననూ సమాన జీతాలను ఇవ్వాలని కోరుతున్నాము.

"సౌతిండియా టీచర్సు యూనియన్‌వారు తీర్మానించినట్లు అన్ని ప్రయత్నాలు విఫలమయ్యేపక్షంలో ప్రత్యక్షపోరాటం సాగించడానికి నిశ్చయించుతున్నారు. ప్రతిపాఠశాలనుండి ఒక్కొక్క ప్రతినిధిని తీసుకొని యాక్షన్ కమిటీ (కార్యచరణసంఘం) ఏర్పరచ గోరుతున్నారు. మార్చి 1వ తేదీలోపున ఉపాధ్యాయుల కోర్కెలు తీర్చబడని ప్రత్యక్షపోరాటం ప్రారంభించాలని ఈసభవారు నిశ్చయించుతున్నారు."

కాంగ్రెసైనాసరే ప్రభుత్వమైనాసరే లెక్కచేయమని

మిల్లుయజమానులు

కోయంబత్తూరు, ఫిబ్రవరి 7

కోయంబత్తూరుజిల్లా టెక్స్టయిల్ వర్కర్సు యూనియన్ (కాంగ్రెసు) అధ్యక్షుడు కె. వి. తిరువెంగడన్‌గారు యిట్లాగ ప్రకటిస్తున్నారు:

"కోయంబత్తూరుజిల్లా టెక్స్టయిల్ పనివారు సమ్మెచేయక తీరనిపరిస్థితులు కల్పించబడ్డాయి. కార్మికులయొక్క బహుసాధారణమయిన కోరికలను మిల్లుయజమానులచే అంగీకరింప చేయడానికై నెలలతరబడి ప్రయత్నించాము. వట్టిఫలితం లేకపోయింది. చివరకు 1947 జనవరి 13 న సమ్మె ప్రారంభిస్తామని యజమానులకు సమ్మెనోటీసు నివ్వవలసివచ్చింది. తమిళనాడు కాంగ్రెసుకమిటీ అధ్యక్షులు శ్రీకామరాజనాదార్ కార్మికులను ఆపు చేశారు. అప్పుడు సమాధానం కుదిర్చేటందుకై ప్రధాని ప్రకాశంగారు కలగచేసుకొన్నారు. మూడుమారులు ప్రధాని కామరాజనాదార్, మిల్లుయజమానులు, కార్మికులు సంప్రదించారు. ప్రతిమారు సమ్మెను వాయిదావేయడానికి కార్మికు లంగీకరించారు. వారికి సమ్మెచేయడం ప్రధానం కాదు; తమ కోరికలు నెరవేరడమే వారికి కావలసింది.

"ఫిబ్రవరి 1న ఆఖరు పర్యాయం అందరూ కలుసుకున్నాం. ఆ సమావేశంలో మిల్లు యజమానులు కార్మికుల ప్రతినిధులతో సరాసరి మాట్లాడుతామనే మాట చెప్పారు. కాని ఆ సమావేశంవలన కూడా లాభంలేకపోయింది. కాంగ్రెసైనాసరే, ప్రభుత్వమేనాసరే ఎవరు చెప్పినా మాకేమీ లెక్కలేదన్నారు. మిల్లు యజమానులు, ఒత్తిడికి లొంగబోమన్నారు. సమ్మె బెదరింపు తీసేస్తే కార్మికుల కోరికలను గురించి తిరిగి ఆలోచిస్తామన్నారు.

"దట్టి, నూలు సమస్య ఇంత తీవ్రంగా వున్న రోజుల్లో సమ్మెచేయక తప్పని పరిస్థితిలో కార్మికులున్నారు."

మోటారు కార్మికుల అఖండ విజయం

గుడివాడ, జనవరి 8

ఈనెల 1వ తేదీన అర్ధరాత్రి నుండి గుడివాడ - ఏలూరు, గుడివాడ - బందరు, పామర్రు-ఉప్పుటేరు-బంటుమిల్లి మొదలగు లైన్ల మోటారుకార్మికులు సమ్మె సాగిస్తున్నారు. యజమానులు,అధికారులు,సమ్మెను భగ్నముచేయవలెనని చేసిన ప్రయత్నములు విఫలమైనవి. చివరకు యజమానులు కార్మికుల న్యాయమైన కోర్కెలు అంగీకరింపక తప్పిందికాదు. నిన్నటినుండి కార్మికులు పనులలో ప్రవేశించారు. కార్లు లైన్లమీద యథాప్రకారముగా నడుస్తూయున్నాయి.

లీ ప్రజాపరిషత్తుకు క్యానిస్టు అధ్యక్షుడు

రోమ్, ఫిబ్రవరి 8

ట్రో టెర్రాసిని అనే కమ్యూనిస్టు ఈవేళ ఇటలీ ప్రజాపరిషత్తు అధ్యక్షునిగా ఎన్నుకోబడ్డాడు. పరిషత్తు సమావేశానికి హాజరయిన 438 ప్రతినిధుల్లో 401 మంది ఇతనికి వోటుచేశారు. ఇటలీ శాసనసభకు కమ్యూనిస్టు అధ్యక్షుడవడం ఇదే మొదటిసారి. ప్రజాపరిషత్తు అధ్యక్షునికి ఇటలీ రిపబ్లిక్ ఉపాధ్యక్షుని హోదాకూడ ఉంటుంది.

అంబర్టో టెర్రాసిని 51 ఏళ్ళవృద్ధ. న్యాయవాది. ముసోలినీ ఫాసిస్టు రాక్షస పరిపాలనలో 18 సంవత్సరాలపాటు జైళ్ళలో మ్రగ్గాడు.

ఒడంబడికను భగ్నం చేయడానికి డచ్చి పన్నాగం

లండన్, ఫిబ్రవరి 7

"డచ్చి - ఇండోనీషియా ఒడంబడికకు భంగంకలిగించే పరిస్థితులు ఏర్పడ్డాయి," అని ఇండోనీషియా ప్రధాని షారీర్ తెలిపాడు.

"లోగడ కుదిరిన ముసాయిదా ఒడంబడికను డచ్చి మంత్రులు, వారికి తోచినట్లు వారిచ్చిన వ్యాఖ్యానాలతోకూడ ముసాయిదాలో చేర్చాలని డచ్చి రాయబారవర్గం పట్టుబడుతూంది. అలా చేస్తే ఒడంబడిక అర్థమే తారుమారవుతుంది. దీనికి మేమంగీకరించలేము," అని షారీర్ తెలిపాడు.

ఒకవైపున సంప్రతింపులు జరుగుతూండగానే, మరోవైపు డచ్చి మిలిటరీ అధికారులు ఆదమను చేసేస్తున్నారని ఇండోనీషియా పత్రికలు బయటపెడుతున్నాయి.

వియట్‌నామ్‌లోని ఫ్రెంచి హైకమిషనరును వెనక్కుపిలిచారు

పారిస్, ఫిబ్రవరి 7

ఫ్రాన్సులో నూతన మంత్రివర్గం అధికారంలోకి రావడంతో వియట్‌నామ్‌పట్ల వైఖరి మారే సూచనలు కనబడుతున్నాయి.

వియట్‌నామ్‌పై యుద్ధాన్ని రెచ్చగొట్టడానికి ముఖ్యకారకుల్లో ఒకడయిన అడ్మిరల్ డి ఆర్జెన్లోను వెంటనే పారిస్‌రమ్మని ఫ్రెంచి ప్రధాని రెమొడియర్ ఈవేళ తంతిపంపాడు. ఇతను తిరిగి ఇండోచైనా వెళ్ళడని విషయజ్ఞులనుకుంటున్నారు.

ఇతను తనపదవికి రాజీనామా ఇచ్చాడని కూడా ఒకవార్త.

ఈ ఆర్జెన్లో, ఫ్రెంచి ప్రభుత్వంతో సంప్రతించకుండా కొచ్చిన్ చైనాను ఇండోచైనా నుండి విడదీసి, ఒక స్వతంత్ర రాజ్యంగా ప్రకటించాడు.

ఇండోచైనా భద్రతాసంఘానికి ఫిర్యాదు చేస్తుందేమో అనే భయం కూడా ఫ్రెంచి అధికారవర్గాల్లో వ్యాపిస్తున్నది.

రైతునాయకుని అరెస్టు

బెగూసరాయ్, ఫిబ్రవరి 7

నేడు పోలీసులు బెగూసరాయ్ కమ్యూనిస్టుపార్టీ ఆఫీసుపై దాడిచేసి కామ్రేడ్ బ్రహ్మదేవసింగ్‌ను అరెస్టుచేశారు. ఈయన మాంఘీర్‌జిల్లా కిసాన్‌సభకు అధ్యక్షులు. మాంఘీర్ సబ్‌డివిజన్‌లో మక్తాలు తగ్గించాలంటూ రైతులు చేస్తున్న ఆందోళన సందర్భంలో ఈయనను అరెస్టుచేశారు.

కాలప పట్వారీల సమ్మె

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8

ఫిబ్రవరి 1 వ తేదీనుండి ఉత్తరయునైటెడ్ ప్రావిన్సుల గుమాస్తాలు 400 మంది సమ్మె చేస్తున్నారు. వారంతా ఫిబ్రవరి 8వ తేదీన, న్యూఢిల్లీ పట్నం సూపరింటెండింగ్ ఇంజనీర్ ఆఫీసులో తమదస్తాలు వప్పచెప్పబోయారు. కాని అయన ఆ రికార్డులను వప్పచెప్పుకొనడానికి నిరాకరిస్తే ఆఫీసు ముందర బైఠాయింపు సమ్మె ప్రారంభించారు. చివరకు ఇంజనీరు రికార్డులను వొప్పచెప్పుకున్నారు.

అదనపు జీతం 88 రూపాయలు కావాలని, ఇంటి అద్దె అలవెన్సు, గుర్రపు అలవెన్సు, పెన్షను మొదలగు సౌకర్యాలు కావాలని నాలుగునెలలనుండి ఆందోళన చేస్తున్నారు.

గాజుల్లంక రైతులపై జమీందారు కుట్ర

(మా విలేఖరి)

గాజుల్లంక, ఫిబ్రవరి 8

దల్లపల్లి జమీందారీ తొత్తులు గాజుల్లంక మొదలైన గ్రామాలపై గావిందుతున్న దౌర్జన్యాలు పాఠకులకు విదితమే. శ్రీకాకుళంలో విడిదచేసిన పోలీసుల కూడ అర్థసెన్సారకతో పద్ధలవిడిగా ప్రవర్తించుతున్నారు. దల్లపల్లి పోకిళ్ళగా ప్రవర్తించుతున్నారు. తెలుగురావుపాలెంలో ఉద్ధరి కొరడా సామాన్లు తీసుకుపోవడం, శ్రీకాకుళంలో గంగడ దుంపలు అమ్ముకోనివ్వక రైతులను లాక్కోవడం మొదలైనవిషయాలు పాఠకులకు తెలిసినవే.

ఉంతల్లంకలోఉన్న పోలీసుల అసభ్య ప్రవర్తన మూలంగా హరిజన యువతులు పొలంలో పనులు ఏరుకోడానికి వెళ్ళడానికి కూడ జంకుతున్నారు. ఇన్ని పోరాటాలు చేస్తున్నా రైతులు ఐక్యతతో జమీందారు దుండగాలను ప్రతిఘటించుతున్నారు.

జమీందారు తన ఆటలు సాగక కుట్రలకు పూనుకొంటున్నాడు. ఏదో ఒక యిప్పి వేయించో, ఎవరి ఇండ్లలో, ఆస్తికో నిప్పుపెట్టో గాజుల్లంక రైతులను, వారి సానుభూతిపరులను ఆ కేసులలో ఇరికించాలని చూస్తున్నాడు. కేసులలో రైతులలో చీలికలు పెట్టి అణచివేయాలని జమీందారు యత్నం.

ఇదివరలో ఇలాంటి ప్రయత్నం ఒకటి జరిగింది. గతనెలలో తెలుగురావుపాలెం ఆసామి కొడాలి రామయ్యగారి కుప్పకు నిప్పుపెట్టబడింది. రామయ్యగారు, ఆయన దగ్గరున్నవారు అదేదోమంట కాలేదు అనుకుంటూ ఊరుకొన్నారు. అక్కడనే ఉన్న జమీందారుముఠా మాత్రం ముందుగానేవచ్చి, "మీ కుప్పను కమ్యూనిస్టులు తగలెట్టారు" అని అన్నారు. ఆ ఆసామి నిజం తెలుసుకొన్నారు. వాళ్ళ కుట్రను గ్రహించారు. పోలీసులుండిరో అని కొంత నిరుత్సాహపడి కూర్చున్న సమయంలో కమ్యూనిస్టులు చాలమందిని పోగుచేసి కుప్పను ఆర్పివేశారు. కమ్యూనిస్టులు, గాజుల్లంక రైతులు కుప్ప తగులబెట్టినట్లు రిపోర్టు ఇయ్యమని జమీందారీ ముఠా ఆ ఆసామిపై ఒత్తిడి తెచ్చారు. కాని ఆయన నిరాకరించారు.

ఇలాంటి కుట్రలను, దౌర్జన్యాలను ప్రతిఘటించి, తమ హక్కులను నిలబెట్టుకోడానికి లంక రైతులు దృఢనిశ్చయులైయున్నారు. దౌర్జన్యాలు సాగించే పోలీసులపైన, కుట్రలు పన్నే జమీందారూ, జమీందారీ ముఠాపైన, ప్రకాశంగారు కఠినచర్య తీసుకోవాలి.

Edited, Printed & Published by Katragadda Rajagopala raojat the Prajasakti, Press, Moghalrajapuram, Bezwada. Consulting Editor: M. Chandrasekhara Rao

END OF ISSUE